COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్ధం/ప్రసారార్ధం :

విజయవాడ,
తేది : 19 మే, 2023.

**మీడియాపై దాడికి ఖండన**

వైసిపి ఎంపి అవినాష్ రెడ్డి అనుచరులు విలేఖర్లు, మీడియా వాహనంపై దాడి చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

ఎంపి అవినాష్ రెడ్డి ఈరోజు హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరు కాకుండా తిరిగి వెళ్తున్న సందర్భంలో వారిని అనుసరిస్తున్న టివి ఛానెల్ వాహనంపై ఆయన అనుచరులు రాళ్ళతో దాడి చేసి విలేఖరిని గాయపరిచినట్లుగా వార్తలు వచ్చాయి. మీడియా స్వేచ్ఛను హరించే విధంగా అధికార పార్టీ అనుచరులు దాడులకు పాల్పడడం అప్రజాస్వామికం. అది అరాచకానికి దారి తీస్తుంది. మీడియా స్వేచ్ఛను హరించే చర్యలకు సిపిఐ(ఎం) వ్యతిరేకం. ఈ ఘటనపై వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని కోరుతున్నాను.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి